01ATP25_01ATP25.qxd 25-02-2023 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

కదిరిలో హై టెన్షన్

- కౌన్సిలర్, మహిళ అని విచక్షణ కోల్పోయి అనుచిత వ్యాఖ్యలు చేసిన సిఐ
- ఉద్రిక్త వాతావరణానికి తెర లేపిన సిఐ అనుచిత వ్యాఖ్యలు
- కట్టలు తెంచుకున్న టిడిపి శ్రేణుల ఆగ్రహం
- కందికుంట ఆధ్వర్యంలో సిఐ ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- జాతీయ రహదారిపై 2 గంటలపాటు రాస్తారోకో.. స్థంభించిన రాకపోకలు
- రాళ్లు రువ్వుకున్న టీడీపీ, వైకాపా శ్రేణులు

జాతీయ రహదారిపై బైటాయించిన టీడీపీ శ్రేణులు

గాయాలపాలైన దృశ్యాలు

రాళ్లు రువ్వుకుంటున్న టీడీపీ, వైకాపా శ్రేణులు

కదిరి టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఓ మహిళా కౌన్సిలర్ సుధారాణిపై పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తత వాతావరణానికి తెర లేపాయి. ఓ మహిళాప్రజా ప్రతినిధి అన్న కనీస సంస్కారాన్ని మరిచి సీఐ చేసిన అనుచిత వ్యాఖ్యలు టీడీపీ, వైకాపా నాయకుల బాహాబాహీకి తెరతీశాయి. వెరసి కదిరిలో హై ఓల్టేజీ వాతావరణానికి ఈ సంఘటన పెద్దదుమారం లేపింది. తొలుత ఓ మహిళా ప్రజా ప్రతినిధి అయిన 21వ వార్డుకౌన్సిలర్ సుధారాణిపై సిఐ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ, ఎన్జీఓ కాలనీలో ఉన్న అతని ఇంటి వద్దకు టీడీపీ మహిళా నాయకురాలు పర్వీన్‌బాను, పీట్ల రమణమ్మ, టీడీపీ నాయకులు డైమండ్‌ఇర్ఫాన్, బాబ్‌జాన్‌లు వెళ్లి సిఐని నిలదీయగా, మరొక్కసారి సిఐ విచక్షణ కోల్పోయి వారిని లాఠీతో కొట్టడం జరిగిందని టీడీపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో తెలిపారు. జరిగిన ఈ సంఘటనను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ హుటాహుటిన సిఐ ఇంటి వద్దకు వెళ్లారు. కందికుంట ఆధ్వర్యంలో సిఐ ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నించగా నల్లమాడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిజంన్‌రెడ్డి, కందికుంట వద్దకు వచ్చి ఆయనతో చర్చించి సమన్వయంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలను తమ్మిశెట్టి మధు ఇంటి నుంచి పిలుచుకు వచ్చి శాంతింప జేయడానికి యత్నించారు. అయితే సిఐ మధు భేషరతుగా కౌన్సిలర్‌కు క్షమాపణ చెప్పాలని జాతీయ రహదారిపైకి వచ్చి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల మాన ప్రాణాలను కాపాడాల్సిన పోలీసు అధికారులు విచక్షణ కోల్పోయి సంస్కార హీనంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. దిశ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన పోలీసు అధికారులు ఇలా తూట్లు పొడవడం ధర్మ సమ్మతమేనా అని ప్రశ్నించారు. సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో సిఐకి మద్దతు ఇస్తూ వైసీపీ నాయకులు ఆయనను భుజాలపైకి ఎక్కించుకుని ఘర్షణ వాతావరణానికి తెర లేపారు. సిఐ మీసాలు మెలివేసి నువ్వా నేనా అన్న స్థాయిలో వైసీపీ నాయకులు వివాదానికి తెర లేపారు. మరో వైపు వారికి ధీటుగా కందికుంట వెంకట ప్రసాద్‌ను భుజాలపై ఎక్కించుకుని వారు కూడా ధీ అంటే ధీ అన్న కోణంలో మద్దతుగా నిలిచారు. ఈ దశలో టీడీపీ, వైసీపీ నాయకులు రాళ్ల రువ్వుకున్నారు. దీంతో సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు లాఠీ చార్జీ చేశారు. ఈ లాఠీ చార్జీ, రాళ్లు రువ్వుకోవడంలో టీడీపీ మహిళా నాయకురాలు, మరో ఇద్దరు కార్యకర్తలకు పోలీస్ కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. దీంతో కదిరి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసులు అందరూ కదిరి పట్టడానికి చేరుకున్నారు. 144 సెక్షన్‌ను విధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

జర్నలిజానికి వన్నెతెచ్చిన తిమ్మారెడ్డి

- సీఎం ప్రతిపాదనలు ఆమోదిస్తే జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు - రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్

సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్, తిమ్మారెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

జర్నలిస్తుగా సుదీర్ఘకాలం పని చేసిన స్వర్గీయ తిమ్మారెడ్డి జర్నలిజానికే వన్నె తెచ్చారని, జర్నలిజంలో విలువల కోసం ప్రతిక్షణం తన కాలాన్ని ఆయుధంగా మలిచి సమాజంలో జరిగే అన్యాయాలను అక్రమాలను నిలదీశారని రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్ పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు రాకెట్ల తిమ్మారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక లలిత కళా పరిషత్‌లో జర్నలిజం నాడు నేడు అనే అంశంపై జరిగిన చర్చ ఫోస్ట్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు చక్రాల విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అమర్ మాట్లాడుతూ.. కరువులు సామాన్యుడు పడే కష్ట నష్టాలను గురి ంచి తన కాలాన్ని ఉపయోగించి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. తనకు తిమ్మారెడ్డి పాత స్నేహితుడని గతంలో అతని స్నేహంలో ఎంతో కల్మషం లేని తత్వం ఉండేదని అభిప్రాయ పడ్డారు. ఎప్పుడూ సమాజం గురించి సమాజ సేవలో జర్నలిజం పాత్ర ఉండేలా ఎంతో మందికి స్ఫూర్తి దాయకమైన తన వృత్తి ధర్మాన్ని తిమ్మారెడ్డి కొనసాగించారన్నారు. పత్రిక రంగంలో ఎంతో మంది పనిచేయడానికి తిమ్మారెడ్డి వృత్తిలో ధైర్యం నైపుణ్యం తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ విషయంలో నేటి జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పత్రిక స్వేచ్ఛ ప్రజల స్వేచ్ఛగా ఉండాల్సింది పోయి కొంత మంది తమ స్వప్రయోజనాల కోసం తమ వ్యాపారాల కోసం పత్రికా రంగాన్ని వినియోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అనుకూలమైన వ్యక్తులు అధికారంలో ఉండాలని కొంత మంది పత్రికాధిపతులు అభిలాషిస్తున్నారని వారి కోసం అత్యున్నతమైన విలువలు కలిగిన పత్రికా రంగాన్ని వాడుకోవడం జరుగుతోందని ఆయన విమర్శించారు. నాడు పత్రికాధిపతులు పత్రికలో పనిచేసే సంపాదకులను కలవడానికి అనుమతి కోరేవారని అది ఆనాడు పత్రికలో పనిచేసే జకర్నలిస్టు సంపాదకునికి ఇచ్చే గౌరవం అని నేడు పత్రికాధిపతులు సంపాదకులేని విధంగా తమ పత్రికలను తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఇది నేడు జరుగుతున్న పత్రికలకు జరుగుతున్న విలువలు లేని విధంగా పత్రిక స్వేచ్ఛ లేకుండా జరుగుతోందని వెల్లడించారు. పత్రికలు పెట్టుబడి దారులకు తమ స్వప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా పత్రికలను మలుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ జడ్జ్ కిష్టప్ప మాట్లాడుతూ.. జర్నలిజంలో ఆనాటి విలువలు పడిపోతున్నాయని జర్నలిస్టుల కత్తికి రెండు వైపులా పదును ఉంటుందని సమాజంలో జర్నలిస్టు మంచి చేయవచ్చునని చెడు చేయవచ్చునని అటువంటి జర్నలిజానికి నిలువెత్తు సాక్ష్యం తిమ్మారెడ్డి జర్నలిజంలో విలువలతో తన వృత్తిని కొనసాగించారని కోరుకుటూ జర్నలిస్టు సమాజ హితం కోరి పని చేయాలని వినిపించారు. అలాగే జడ్పి చైర్మన్ గిరిజమ్మ పత్రికా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఎన్ని మార్పులు వచ్చినా జర్నలిస్టులు కష్టనష్టాలకు ఓర్చి పని చేస్తున్నారని, జర్నలిజం పవిత్రమైన వృత్తిగా జర్నలిస్టులు ఎంతో సాహసంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వీకే రంగారెడ్డి, కెవి.రమణ, సూర్యనారాయణరెడ్డి, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ లలిత కళాపరిషత్ చైర్మన్ లాయర్ పద్మజ, మునిరత్నం శ్రీనివాసులు, అశోక్, సీనియర్ జర్నలిస్టు హెచ్.ఆజాద్, తలారి రామాంజినేయులు, రాచమల్లు భోగేశ్వర్‌రెడ్డి, పథకమూరి నాగరాజు, రేపటి రామాంజినేయులు తదితరులు మాట్లాడి తిమ్మారెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సమావేశం చివరిలో మిగతా 4లో...

జగనన్నే మన నమ్మకం..!

- మరోసారి మన జెండా ఎగరేద్దాం..! - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..!



గృహసారథులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

చెప్పాడంటే..చేస్తాడంతే అనేలా ప్రజల్లో నమ్మకాన్ని నాటిన జగనన్నే మన విజయానికి నమ్మకమని, ఈ విషయాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొనిపోయి తాడిపత్రి నియోజకవర్గంలో మరోసారి మన పార్టీ జెండా ఎగరేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పుట్లూరు రోడ్డులోని ఏఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో శనివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు పారదర్శకంగా చేరవేయడంలో వాలంటీరు, సచివాలయ వ్యవస్థలు పనిచేస్తున్న తీరు మన పార్టీకి మరింత బలం చేకూర్చుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తూ ప్రజలకు మరిన్ని సేవలు మరింత చేరువ కావాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందేనని, పొరపాటున తెదేపా ప్రభుత్వం వస్తే ఈ వ్యవస్థలన్నీ కనుమరుగయ్యే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే అన్నారు. తాడిపత్రిలో వారి ముప్పై ఐదేళ్ల పాలన నచ్చకనే మనకు ప్రజలు పట్టం కట్టారని, వారి నమ్మకం వమ్ము కాకుండా ప్రశాంతత, పారదర్శకతే పరమావధిగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. పల్లెల్లో ప్రశాంతత, పథకాల చేరువలో పారదర్శకతను తాడిపత్రి ప్రజలంతా గమనిస్తున్నారని పెద్దారెడ్డి పేర్కొన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వం వెరసి మన పార్టీ గెలుపు నల్లేరు మీద నడకలా మారాలని ఆయన సూచించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారీటలకు అగ్రపీఠం వేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని వైసీసీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన మంగమ్మకు మన జగనన్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఇస్తే అది ఓర్వలేక తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఓ అగ్రకులానికి చెందిన రంగయ్య అనే వ్యక్తితో నామినేషన్ వేయించాడని, ఇదీ వారికి బీసీల పట్ల ఉన్న అభిప్రాయమని పైలా విమర్శించారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఆ అగ్రకుల వ్యక్తి దుర్బుద్ధిని గుర్తించిన ఆ దేవుడు వారి అభ్యర్థిత్వం తిరస్కరణకు గురయ్యేలా చేశాడని పైలా ఆరోపించారు. వైసీపీ బలపరుస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త తమకు తెలిసిన పట్టభద్రులతో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపించాలని నాయకులం దరూ వేదిక మీదుగా పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశానికి పట్టణంతోపాటు నాలుగు మండలాల నుంచి 1,588 మంది గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి,మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, కొణదల రమేష్‌రెడ్డి, వీఆర్ వెంకటేశ్వరరెడ్డి, డీవీ కుమార్, కందిగోపుల మురళి, వెన్నపూస వెంకట్రామి రెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, దేవునుప్పలపాడు రవి, రాయలచెరువు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీ చంద్రమౌళీశ్వరుడి నాగాభరణ ఉత్సవం

-పాల్గొన్న ఉత్తరాధికారి జగద్గురు శ్రీ కరిబసవరాజేంద్రస్వామి -ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తజనం -విద్యుత్ దీప కాంతులతో విరాజిల్లుతున్న గవిమఠ సంస్థానం

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ గవిమఠ సంస్థానంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ షష్టి శనివారం రాత్రి శ్రీ నాగాభరణ ఉత్సవం నేత్రపర్వంగా జరిగింది. గవిమఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్రమహాస్వామి, ఆదోని చౌకీ మఠం శ్రీ కళ్యాణిస్వామి, మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో శ్రీచంద్ర మౌళీశ్వర ఉత్సవ మూర్తిని మేళ తాళాలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయం నుండి తీసుకువచ్చి శ్రీ నాగాభరణ వాహన రథంపై కొలువు దీర్చిన అనంతరం బాణాసంచా పేల్చు తూ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవం ఎదురుబసవన్న గుడి వరకు కొనసాగగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మఠానికి చేర్చడంతో కార్యక్రమం ముగిసింది. ఉత్సవాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. కాగా గవిమఠాన్ని వివిద రకాల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా ప్రత్యేక శోభను సంతరించుకొంది. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు కె.చిట్టెమ్మ, వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు బి.పి.వీరన్న, మఠం అర్చకులు విరుపాక్షి, సిబ్బంది నారాయణస్వామి, శంకర్, గోపి, మధు వెంకటేష్, రఘు, కరిబసి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నాగాభరణ ఉత్సవం కొనసాగుతున్న దృశ్యం

శ్రీ చంద్రమౌళీశ్వరుడి ఉత్సవమూర్తివద్ద పూజల్లో పాల్గొన్న ఉత్తరాధికారి, సహాయ కమీషనర్ తదితరులు

పివికెకె డిప్లొమా కళాశాలలో ప్రాంగణ నియామకాలు

- 59 మంది ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట, అనంతపురం పివికెకె డిప్లమో కళాశాలలో శనివారం డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 59 మంది పివికెకె డిప్లమో విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంగణ నియామకాలను పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు నిర్వహించమని, అంతర్జాతీయ ప్రఖ్యాత ఎయిర్ కండీషన్‌ల తయారీ సంస్థ అయిన డైకిన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నియామకాలను నిర్వహించామని, డిప్లమో అన్ని విభాగాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారని, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థల ద్వారా ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తామని తెలిపారు.

ప్రాంగణ నియామక అధికారి డా.భానుకిరణ్ మాట్లాడుతూ.. రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్ అనంతరం మొత్తంగా 59 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిని డైకిన్ సంస్థ యొక్క తిరుపతి సమీపంలోని శ్రీ సిటీ విభాగంలో డిప్లమో ఇంజినీర్ ట్రైనీలుగా నియమిస్తారని, వార్షిక వేతనం 2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, డిప్లమో ప్రిన్సిపాల్ వైభవ్, సంస్థ డిప్యూటీ మేనేజర్ అరుణ్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ అన్బాజ్ హాగన్, ఇనాల్డ్ సైబీట్, ముత్తు, వెంకటేష్ పాల్గొన్నారు.

చిరువ్యాపారులపై దౌర్జన్యం చేయడం తగదు

- సమన్వయంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే కందికుంట

తిరుమాడ వీదుల్లోని చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న కందికుంట

కదిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీఖాద్రి లక్ష్మినరసింహస్వామి తిరుమాడ వీధుల్లో వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులపై ఏక పక్ష ధోరణిలో దౌర్జన్యం చేయడం తగదని, వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని, మాజీ ఎమ్మెల్యే కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం తిరుమాడ వీధులలో చిరు వ్యాపారులు వేసుకున్న షెడ్లు, కాలువలపై ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లపై తదితర వ్యాపార సముదాయాలపై టెంపుల్ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణల ఆధ్వర్యంలో పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు పోలీసు బందోబస్తు, షెడ్లను, కాలువలపై నిర్మించిన దుకాణాలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారుల నుంచి నిరశన సెగ ఏర్పడింది. అనంతరం విషయం తెలుసుకున్న కందికుంట అక్కడికి చేరుకుని అక్కడ ఉన్న వ్యాపారస్తులతో, దుకాణపు యజమానులతో మాట్లాడి, ప్రస్తుతం నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న సమయంలో ఇలా వ్యాపారుల పొట్టకొట్టే విధంగా ఇబ్బంది పెట్టడం తగదన్నారు. జీవనోపాధి నిమిత్తం తామే ఆలయం ముందు వ్యాపారం చేసుకుంటున్న వారిపై దౌర్జన్యం చేసి వారి కడుపు కొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నిరోజులుగా ఆలయ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు ఏం చేస్తున్నారని, మునుపెన్నడూ లేని ఇబ్బంది ఇప్పుడే ఎలా ఏర్పడిందని కందికుంట ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కందికుంట హితవు పలికారు.

దటీజ్ సాయిరాం

రాత్రిపదో తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి సూచనలు ఇస్తున్న డిఇఓ యం.సాయిరాం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఆరు పదుల వయస్సు ఉన్న అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం ప్రతి పనిలోనూ తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకుంటూ దటీజ్ సాయిరాం అనిపించుకుంటున్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిత్యం పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీస్తూ బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచిస్తున్నారు. నైట్ విజన్ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం అనంతపుంర నగరంలోని చంద్రబాబు కొట్టాలలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లను సందర్శించి, విద్యార్థులు పాఠ్యాంశాలను చదువుతున్నారా లేదా అని పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుకునే వాతావరణాన్ని కల్పించవలసిందిగా, ఆ సమయంలో టీవీలు, మొబైల్ ఫోన్లు వారికి అందుబాటులో లేకుండా చూస్తూ వారి భవిష్యత్తుకు తమ వంతు సహకారం అందించవలసినదిగా కోరారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివైఈఓ పద్మప్రియ, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబులరెడ్డి, ఏపిఓ నాగరాజు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

దైవభక్తికి కాదేది అతీతం...

వాల్మీకి సంఘం అధ్యక్షులు

పానకాల ఊరేగింపులో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 25 ప్రభాత వార్త : దైవభక్తి కాదేది అతీతమని మానవులందరు భగవంతుని కృపకు పాత్రులమని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని రాయదుర్గం కాలనీకి చెందిన వాల్మీకి సామాజికవర్గం కొండాపురం కుటింబీకులు బాలప్ప, హనుమంతప్ప, శ్రీనివాసులు, శివ, శ్రీరాములు కుటుంబాలకు చెందిన భక్తులు 74 ఉడేగోళంలో వెలసిన శ్రీ మద్దానేశ్వరస్వామి వారికి రాజీవ్‌గాంధీ కాలనీ నుంచి ఎద్దులబళ్ళుతో పాటు భక్తులు ఊరేగింపుగా పానకాలు తీసుకెళ్ళే కార్యక్రమం నిర్వహించారు. ఆ భక్తులు ఆహ్వానం మేరకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పానకాలు ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంధర్భగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సంప్రాదాయ బద్దంగా పానకాల కార్యక్రమంతో ఆయా కుటుంబాల భక్తులకు స్వామివారి కృప మెండుగా లభించాలని ఆయన కోరారు. ప్రస్తుత తరణంలో మానవులకు భక్తితోనే ముక్తి మోక్షం సాధ్యమని ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడుస్తూ భగవంతుడి ఆశీర్వచనాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ ఊరేగింపు రాజీవ్‌గాంధీ కాలనీ నుంచి లక్ష్మీబజార్ ప్రధాన రహదారి మీదుగా కోర్టు సమీపంలోని జమ్మిచెట్టు కూడలి వరకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు పానకాలు మోసే భక్తులతో పాటు ఊరెగింపుగా వెళ్ళి భక్తులను మద్దానేశ్వరస్వామి దేవస్థానంకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు తిప్పేస్వామి, రాము, వాల్మీకి యూత్ హరీష్‌కుమార్, ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, పలువురు మద్దానేశ్వరస్వామి భక్తులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

- ఉన్నం హనుమంతరాయ చౌదరి

ప్రచారం నిర్వహిస్తున్న ఉన్నం హనుమంతరాయచౌదరి, టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాత వార్త : మండలంలోని దురదకుంట గ్రామంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి మంచి మెజార్టీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియన్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, నాయకులు గ్రామంలో ఉండే గ్రాడ్యుయేషన్ ఓటర్ సభ్యులను, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు అరుణ సురేష్, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్.జి.శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్, కంబదూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ చిన్న తిమ్మరాయుడు, జిల్లా తెలుగు యువత నాయకులు చిన్నమల్లచౌదరి, మాజీ ఎంపిటిసి దొణతిమ్మ, మాజీ డీలర్ జయప్ప, మాజీ సర్పంచు శశికాంత్, కరెన్సీ చౌదరి, వార్డు మెంబర్ రమేష్, గ్రాడ్యుయేషన్‌ఓటర్ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ గార్ల ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఒంటిమిట్ట తలారి సత్తి, ఊటంకి రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, పాలబండ్ల రామన్న, కునే సాయినాథ్, బిల్లే ప్రభాకర్, బాగేపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.



ఉరివేసుకుని మరణించిన వ్యక్తి రాజు

వ్యక్తి ఆత్మహత్య..?

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

పట్టణంలోని స్థానిక హీరో షోరూమ్ ముందుగల వెల్డింగ్ షెడ్డులో కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న రాజు అనే వ్యక్తి శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చుట్టుపక్కల ప్రజలు తెలియజేశారు. ఇతనిది కదిరి, తండ్రి భాస్కర్ ఇతర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మన ముద్రం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండలంలోని ఎస్.కోనాపురం గ్రామం, టిడిపి పార్టీ అదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మ ఆదినేని ఉమామహేశ్వరనాయుడు సూచనల మేరకు టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపి యూపి, జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున, టిడిపి మండల క్లస్టర్-1 ఇంచార్జ్ అంకె ఓబులేసు, నల్లమల్ల, హనుమంతరాయుడు, శేఖర్, తిప్పేస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్సై పరశురాముడు

బ్రహ్మన ముద్రం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో బ్రహ్మసముద్రం ఎస్సై పరశురాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థినులకు తెలియజేస్తూ ఎవరైనా స్త్రీల పట్ల అసభ్యకరంగా వీడియోలు తీయడం వాట్సాప్‌లో పెట్టడం ఫోటోలు తీయడం లాంటి చట్టవ్యతిరేక పనులు చేసిన ఎడల సెక్షన్ 67 బి, సెక్షన్ 14, ఫోక్సో యార్డు ప్రకారం ఐదు సంవత్సరాలపాటు శిక్ష అర్హులని తెలియజేశారు. అదే విధంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లికి అర్హులనే తెలియజేశారు. మీ గ్రామాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే మీ సమీప పోలీస్‌స్టేషణ్‌కు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవతి ఉపాధ్యాయయినుల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 15లోపు రెన్యూవల్ చేసుకోవాలి

మాట్లాడుతున్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ

బెలుగుప్ప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండలకేంద్రంలో ప్రాథమిక సహకార బ్యాంకు మార్చి 15లోపు రైతులు రెన్యూవల్ చేసుకోవాలని సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ పత్రికా విలేకర్లతో తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. ప్రాథమిక సహకార బ్యాంకులో 1651 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. 500 మంది హక్కు దారులు ఉన్నారని, కనీసం ఈ బ్యాంకు నుంచి 6 టర్నోవర్ జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరైతు ఆధార్‌కార్డు, పట్టాపాసుబుక్కు, రెండు ఫోటోలు, అప్పు తీసుకున్న వ్యక్తి వడ్డీతో సహా తీసుకుని జమా చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఇకెవైసి చేసుకుని సున్నా వడ్డీ, పావలా వడ్డీ, ఇన్సురెన్స్ లాంటివి రైతులకు వర్తింప చేస్తాయని తెలిపారు. గతంలో ఈ సహకార బ్యాంకు నుంచి, రైతులకు ఎరువులు పంపిణీ చేసేవారు. ఈ సంవత్సరం ఆర్‌బికె కేంద్రాలకు ఇవ్వడం ద్వారా రైతులు సహకార బ్యాంకులో ఉండే సభ్యులంతా మరల సహకార బ్యాంకుకే ఇంక్లూడింగ్ చేయాలని కోరారు. రాబోయే రోజుల్లోకూడా సహకార బ్యాంకు కంప్యూటర్‌తో ఆన్‌లైన్ ద్వారా రుణాలు కూడా అందజేస్తామని తెలిపారు. ఒక ఎకరాకు 35వేల రూపాయలు అప్పు ఇస్తున్నామని, అదనంగా ఈ 2023 సంవత్సరం 10వేల రూపాయలు పెంచాలని అనుకున్నారు. కాబట్టి ఎల్లవేళలా రైతులకు సహకార బ్యాంకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాండురంగ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఎస్ఐ రామకృష్ణ

బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలో ఎర్రగుడి, ఆవులన్న, బెలుగుప్ప రోడ్డు పక్కన నిర్మించిన బస్సు షెల్టర్ నిర్మాణాన్ని ఎస్ఐ రామకృష్ణ ప్రారంభించారు. వివరాల మేరకు.. మద్దూరి సువర్ణ, మద్దూరి ఎరిస్వామి అతని కుమారులు వివేకానంద, రవీంద్ర, శ్రీనివాసులు, సొంత నిధులతో రూ.60వేలతో బస్సు షెల్టర్‌ను నిర్మించారని వచ్చిన ప్రయాణీకుల దాహం తీర్చడానికి నీటిని సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎంఎల్‌సి కల్పలతారెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కల్పలతారెడ్డి

లేపాక్షి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఏపి గురుకుల పాఠశాల, కస్తూరిబాగాంధీ విద్యాలయం, వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంఎల్‌సి కల్పల తారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ డిజిటల్ విద్య, బైజుస్, జగనన్న విద్యాకానుక, తదితర విషయాలపై ఆరా తీశారు. అదేవిధంగా హధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యతపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందచేసిన ట్యాబ్‌లను పరిశీలించి వాటిని ఎలా ఉపయోగిస్తున్నారు బాగా అర్థమవుతోందా అనే విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ విద్యలో అనేక మార్పులు తెచ్చి విద్యార్థుల భవిష్యత్తు బాడుపడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యాకానుక, అమ్మఒడి, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నాడు - నేడు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నది జగనన్న ప్రభుత్వమే అన్నారు. ఆమె వెంట ఎంఇఒ నాగరాజు, వున్నారు.

ప్రశ్నించే గొంతును శాసనమండలికి పంపించండి

లేపాక్షి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పిడిఎఫ్ బలపరిచిన గ్రాడ్యుయేట్ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థులు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని స్థానిక మండల కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాలలో టీచర్లను అభ్యర్థించారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించిన వామపక్ష ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతును పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం మండల క్రిష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్టీసి డిపోమేనేజర్

లేపాక్షి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

డయల్ యువర్ ఆర్టీసి డిపో మేనేజర్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హిందూపురం ఆర్టీసి డిపో మేనేజర్ డాక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లేపాక్షి ఆర్టీసి బస్టాండ్‌ను ఆయన పరిశీలించి ఆర్టీసి బస్సుల రాకపోకల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ హిందూపురం డిపో పరిధిలో వున్న ప్రజలు, విద్యార్థులు బస్ సౌకర్యం గురించి, వారికి ఏమైనా సమస్యలు వున్నచో 9959225858కు ఫోన్ ద్వారా సమస్యలను తెలియచేసినచో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

నేడు వడ్డెర్ల ఆత్మీయ సమావేశం

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆదివారం వడ్డెర్ల ఆత్మీ సమావేశంను రిటైర్డ్ ఎంప్లాయీ శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు వడ్డెర సంఘం నాయకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10:00 గంటలకు ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ముఖ్యఅతిథిగా డిఎస్‌పి వేణుగోపాల్‌ను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వడ్డెర కులస్తులసమ్యలు, వారి యొక్క ఆర్థిక స్థితిగతులపై చర్చించడం జరుగుతుందని, ఎలాంటి పార్టీల ప్రస్తావన కానీ, రాజకీయ ప్రస్తావన కానీ ఉండదని, కేవలం వడ్డెర కులస్తుల సమస్యలపై మాత్రమే చర్చించడంజరుగుతుందన్నారు.

ఇంటిలో 70వేలు దోపిడి

బెలుగుప్ప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో చాకలి వెంకటేషులు రెండు రోజుల క్రితం ఆవుల దట్లకుపెళ్లికి వెళ్లి ఉండగా అదును చూసి గుర్తు తెలియని వ్యక్తులు మిద్దెపై ఉన్న కిటికీ పై కప్పును తీసివేసి బీరువాలో ఉండే 70వేల నగదును చేరి చేసినట్ల బాధితుడు బెలుగుప్ప ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఆర్థికంగా నాకు సహాయం చేయాలని పోలీసులను వేడుకున్నాడు.

దొంగతనానికి పగలగొట్టిన బీరువా

ముగ్గురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్ట్

అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రైలులో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర దొంగలను శనివారం రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. హిందూపురం రైల్వే ఎస్ఐ బాలాజీనాయక్, ధర్మవరం రైల్వే ఎస్ఐ గోపి కుమార్ సంయుక్తంగా దాడులు నిర్వహించి దొంగలను అరెస్ట్ చేశారు. ఇందులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్‌కుమార్‌సింగ్, సోనూశుక్ల, రాజమునిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2,01,000 రూపాయల నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం రైల్వే సిఐ నాగరాజు మాట్లాడుతూ రైలులో ప్రయాణించే ప్రయాణీకులకు తిండిపదార్థాల్లో మత్తుమందు కలిపి చోరీలకు పాల్పడేవారన్నారు. రైల్వే స్టేషన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మరింత భద్రత పెంచుతామని ఆయన తెలిపారు.

విద్యాసాగర్‌కు డాక్టరేట్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

డాక్టరేట్ అందుకుంటున్న విద్యాసాగర్

హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్, సామాజికసేవా కర్త డిఎస్ విద్యాసాగర్‌కు డాక్టరేట్ లభించింది. ఆసియా వేదిక్ కల్చర్ యూనివర్సిటీ వారు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రజాసేవా కార్యక్రమాలు, అనేకమార్లు రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు డాక్టరేట్ లభించిందని ఆయన పేర్కొన్నారు. విద్యాసాగర్‌కు డాక్టరేట్ రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన జడ్జి

జైలులో తనిఖీలు చేస్తున్న న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

హిందూపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి శనివారం స్థానిక సబ్‌జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఏఏ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు వున్నారు, ఎంత కాలం నుండి వున్నారన్న వారి వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్‌జైలులో ఖైదీలకు అమలు చేస్తున్న విధి విధానాల గురించి జైలర్ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు.

అక్రమ అరెస్ట్‌లతో లోకేస్ పాదయాత్రను ఆపలేరు

ఆంబులెన్స్ రమేష్

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : అక్రమ అరెస్ట్‌లతో నిర్బంధాలతో టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్రను ఆపలేరని రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శ ఆంబులెన్స్ రమేష్ హెచ్చరించారు. శనివారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, యువగళం పాదయాత్రలో పాల్గొనడానికివెళుతున్న తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, అధికార ప్రతినిధి రజనీకాంత్‌లను అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి జగన్ ప్రభుత్వం అక్రమఅరెస్ట్‌లకు పాల్పడుతోందన్నారు. ప్రజాస్పందనను చూసి ఓర్వ లేక ప్రజలను భయభ్రాంతులను చేయడానికి ఎక్కడికక్కడ నిర్బంధించడం చూస్తుంటే మనం ప్రజా స్వామ్యంలో ఉన్నామా?నియంతపాలనలో ఉన్నామా అన్న అనుమానం కలుగుతోందన్నారు. ప్రజల్లో సైకో పోవాలి, సైకిల్‌రావాలి అని భావిస్తూ మార్పు కోసం ఎదరుచూస్తున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు ఈ అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకండి -ఎస్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ నరసింహుడు

బుక్కపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : సైబర్ నేరాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ జాగృతతో ఉండాలని ఎస్ఐ నరసింహుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బాలికలపై లైంగిక వేధింపులు, సైబర్ నేరాల నియంత్రణ అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ నరసింహుడు మాట్లాడుతూ, అక్రమంగా డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా కొంత మంది హ్యాకర్లు ఇలాంటి వాటికి పాల్పడుతుంటారని యువత దీనిపై జాగృతతో ఉండాలన్నారు. సైబర్ క్రైం అనేది కంప్యూటర్ ఆధారిత నేరమని, కంప్యూటర్, కంప్యూటర్ నెట్‌వర్క్, డివైజ్‌లే లక్ష్యంగా ఈ సైబర్ నేరాలు ఉంటాయన్నారు. ఇవి ముఖ్యంగా దేశ రక్షణ, ఫైనాన్షియల్ హెల్త్‌కు ప్రమాదకరమన్నారు. అలాగే మహిళలపై, బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువత నీలిచిత్రాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అనుచిత చర్యలు అమానుషమైనవని, ప్రతి ఒక్క పౌరుడూ సరిగా నడుచుకొని మహిళలపై జరిగే వైధింపులను నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సోషల్ మీడియాను, ఈ కామర్స్ సైట్లు, డిజిటల్ ఫార్మట్లను వదలకుండా ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా నైజీరియన్లుపెద్ద ఎత్తున డబ్బులు కొల్లగొట్టేందుకు చేసే మోసాల సంఖ్య ఎక్కువ అవుతోందన్నారు. ప్రజలకు అర్థం కాని రీతిలో ట్రాప్ చేసి వారి బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని ఎస్ఎస్ఎస్ అధికారి చంద్రమోహన్, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రతగ్తలను రవికుమార్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎంసి ఓబయ్య, దస్తగిరి, వెంకటకృష్ణ, ఆదినారాయణ, రాజశేఖర్, ఆనంద్, వెంకటేష్, నాగేంద్ర, అధిక సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ పునాదులను తొలగించిన అధికారులు

కొత్తచెరువు,ఫిబ్రవరి25, ప్రభాతవార : మండల కేంద్రమైన కొత్తచెరువులోని జగనన్న లేఔట్ల నందు అక్రమంగా ఖాళీ స్థలాల్లో వేసుకున్న పునాదులను రెవెన్యూ అధికారులు శనివారం తొలగించారు. ఇటీవల నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీచేసిన సర్వేనెంబర్ 384, 392లలో కొంత మంది ఎలాంటి పట్టాలు ఇవ్వకపోయినా తమ ఇష్టాను సారం పునాదులు వేసుకున్న వైనంపై విమర్శలు వ్యక్తమౌతుండడంతో స్పందించిన అధికారులు అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి మాట్లాడుతూ అనుమతి లేకుండా ఎవరైనా ఇలాంటి కట్టడాలకు పాల్పడితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన రాకెట్ల బీసీ కాలనీ ప్రజలు

-పక్షం రోజులుగా నీరు రాకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన

రాకెట్ల గ్రామంవద్ద కళ్యాణదుర్గం రోడ్డులో ఆందోళన చేస్తున్న బీసీ కాలనీ ప్రజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన బీసీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం రోడ్డెక్కారు. గడిచిన పక్షం రోజులుగా తమ కాలనీకు నీటి సరఫరా జరుగడంలేదని అయినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. తాగునీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రజల ఆందోళనతో కళ్యాణదుర్గం-ఉరవకొండ ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన విరమించారు. వేసవి ఎండలు మండిపోతున్నాయని గతంలో మాదిరిగా నీటిని సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాము కాటుతో రెండేళ్ల వయసుగల బాలుడు మృతి

-శివరామిరెడ్డి కాలనీలో అలుముకున్న విషాదం

పాము కాటుతో మృతి చెందిన రెండేళ్ల వయసుగల బాలుడు వినయ్. ఇన్‌సెట్‌లో వినయ్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివశించే సంచార జాతులకు చెందిన కాటిపాపుల నాగరాజు, రేణుకమ్మ దంపతుల చిన్న కొడుకు రెండేళ్ల వయసుగల వినయ్ పాము కాటుతో మృతి చెందాడు. కాలనీలోని తమ గుడారంలో ఆటు కొంటున్న వినయ్‌ను బండల మధ్యలో నక్కివున్న పాము కాటు వేసింది. దీంతో బాలుడు తీవ్ర అస్వస్థతకు గురికాగా గమనించిన తల్లిదండ్రులు స్థానికుల సాయంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా అనంతపురం సమీపంలోనే బాలుడు కన్నుముశాడు. దీంతో బాలుడి మృతదేహాన్ని ఉరవకొండకు తీసుకొచ్చారు. కాగా బాలుడిని కాటువేసిన పాము కోసం గాలించగా గుడారంలో నేలపై పరిచిన బండ్ల కింద నాగుపాము కనబడటంతో దాన్ని పట్టి చంపి కాల్చేశారు. నాగరాజు ఊరూరా తిరుగుతూ చిన్నచిన్న వస్తువులను విక్రయిస్తూ జీవిస్తుండగా అతనికి ముగ్గురు సంతానంకాగా ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. పాముకాటుతో మృతి చెందింది చిన్న కొడుకు కావడంతో మృతద

03ATP25_03ATP25.qxd 25-02-2023 PM 10:31 Page 1

ఉపాధిహామీ కూలీల పాట్లు కొట్టిన కేంద్రం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి జాఫర్

మాట్లాడుతున్న జిల్లాకార్యదర్శి జాఫర్

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారని అవినీతి ప్రభుత్వానికి నూకలు చెల్లాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో శనివారం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున అధ్యక్షతన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా టిడ్కో గృహాలు, జగనన్న ఇళ్లు, పప్పుశనగ రైతులకు గిట్టుబాటు ధర, ఉపాధిహామీ చట్టం అమలు, పార్టీ సభ్యత్వం, తదితర అంశాలపై జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చించారు. అనంతరం జాఫర్ మీడియాతో మాట్లాడారు. 90 శాతం పూర్తి అయిన టిడ్కో గృహాలు లబ్దిదారులకు స్వాధీన పర్చడంలో సీఎం జగన్ జాప్యం చేస్తున్నాడని విమర్శించారు. ఇళ్ల లబ్దిదారులకు అం డగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, కేశవరెడ్డి, గోవిందు, నారాయణస్వామి, రంగయ్య, వీరభద్ర స్వామి, గుంతపల్లి గోపాల్, లింగమయ్య, రమణ, పద్మావతి, రాజేష్‌గౌడ్, మల్లికార్జున, పెదయ్య, నాగరాజు, సంతోష్‌కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

జి.ప్రకృతి ధర్మపీఠం ట్రస్టు కార్యాలయాన్ని సందర్శించిన దేవులపల్లి అమర్

సభ్యులతో మాట్లాడుతున్న దేవులపల్లి అమర్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంతపురంలోని జి.ప్రకృతి ధర్మపీఠం ట్రస్టు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రముఖ జర్నలిస్టు ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్ సందర్శించారు. ఈ సందర్భంగా జి.ప్రక్రియ ధర్మపీఠం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టు జి.శ్రీనివాస్‌తో తనకున్న అనుబంధాన్ని తెలియజేశారు. జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రకృతి ధర్మ పీఠం ట్రస్టు నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ హరిబాబు, రీజనల్ కోఆర్డినేటర్ వెంకటేష్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సభ్యులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

- నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమవుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే నాయీబ్రాహ్మణుల అభ్యున్నతి సాధ్యమవుతుందని నాయీబ్రాహ్మణ కార్పోరేషణ్ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులతో కలిసి ఆయన శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలను గుండెల్లో పెట్టుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, మూడున్నరేళ్ల పాలనలో నాయీబ్రాహ్మణుల సంక్షేమానికై ఉచిత విద్యుత్ నాయీబ్రాహ్మణులకు రూ.10వేల సాయం, దేవాలయ కమిటీలలో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించడం వంటి ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. వైసీపీ పాలనలోనే తమకు న్యాయం జరుగుతోందని నాయీబ్రాహ్మణులంతా భావిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో నడిచేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి విజయభాస్కర్, రాయలసీమ ప్రదాన కార్యదర్శి రామకృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు శివకుమార్, వాయిద్య కళాకారుల జిల్లా అధ్యక్షులు శివకుమార్, నగరాధ్యక్షులు బంకు శీన, సూరి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రామ్ కన్వీనర్‌గా గుత్త హరి

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

గుత్తా హరి

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రామ్ కన్వీనర్‌గా శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు నియమితులయ్యారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక, చేజర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో 48 గంటలపాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు ప్రోగ్రామ్ కన్వీనర్‌గా గుత్తా హరిని నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పి.రమేష్‌నారాయణ, ప్రముఖ విద్యా వేత్తలు నల్లాని రాజేశ్వరి, గొర్తి వెంకటస్వామి, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్, శ్రీశ్రీ కళావేదిక అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి టివిరెడ్డి, కార్యదర్శిలు డి.కుళ్లాయప్ప, ఎస్.రామాంజినేయులు, పేరూరు బాలకృష్ణ, అల్తాఫ్, పాల్వాయి రాధిక, తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు, ప్రముఖ సాహితీ వేత్త డా.విఆర్.రాసాని, జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్, గంజాం భ్రమరాంబ, విజయకుమారి, ధనాశి ఉషారాణి, వడ్డి జగదీష్ తదితరులు అభినందనలు తెలిపారు.

దేవరపల్లి మంజునాథకు డాక్టరేట్

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

దేవరపల్లి మంజునాథ

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బి.ఆనందనాయుడు పర్యవేక్షణలో ఏప్పడి ఆన్ పబ్లిక్-ప్రైవేట్ పార్టర్న్ షిప్ పాలసీ ఇంప్లిమెంటేషన్ ఇన్ హెల్త్ కేర్ సర్వీసెస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు అనంతపురం జిల్లా (ఏపి) అనే అంశంపై పరిశోధన చేసిన దేవరపల్లి మంజునాథకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ అంశంపై జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించడం జరిగిందన్నారు.

చైల్డ్ ఫోర్నోగ్రఫీ నివారణ-చైతన్య సదస్సు

మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వ) అనంతపురం, మహిళా సాధికారత విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చైల్డ్ ఫోర్నోగ్రఫీ నివారణ-చైతన్య సదస్సు వైస్ ప్రిన్సిపాల్ ఎ.శశాంక్ మౌలి అధ్యక్షతన, విభాగం సమన్వయ కర్త డాక్టర్ ఎం.ఎన్.బృంద ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతితులుగా డిఎస్‌పి శ్రీనివాసులు, చైల్డ్ ఫోర్నోగ్రఫీకి సంబంధించిన చట్టాలను వివరిస్తూ, వాడినా, వీక్షించినా, ఇతరులకు పంపించినా, ప్రేరేపించినా నేరమేనని, ఫేక్‌లోన్ యాప్స్‌కి గురి కావద్దన్నారు. అనంతరం 3 టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, సమన్వయ కర్త బృంద మాట్లాడారుదీ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకురాలు కుమారి షర్మిల, జత్న్న, ఎన్ఎస్ఎస్ పిఓ బాలాజీ నాయక్, సుమంగళి, శ్రీరాములు, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ- అనంత పురం ద్వారా కొడిమి గ్రామంలో అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్ రెడ్డి, కార్యదర్శి పి.రమ పుస్తక నిక్షిప్త కేంద్రంను ప్రారంభించారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో బిడిసిలు ఏర్పాటు చేస్తామని, గ్రమంలో చదువుకున్న వారి కోసం దినపత్రికలను, పుస్తకాలను, సంస్థ తరుపున అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్.ఎం.మోహన్‌రెడ్డి, కొడిమి గ్రామ సర్పంచు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో గనంగా ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్‌ను ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇంత చిన్న వయస్సులో చలాకీగా చురుకుగా అద్భుతంగా పాల్గొని వచ్చిన అతిథుల మనస్సులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్లు రిషజబాల అప్పలనాయుడు, ఏఓ గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్, కరుణ, పిఈటిలు సురేష్, రవితేజ, గాయత్రి పాల్గొన్నారు.

ఎటిపి09 : గోనుగుంట్ల విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గోనుగుంట్ల విజయ్‌కుమార్‌కు ఘన సత్కారం

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శిగా ధర్మవరం నియోజకవర్గం నుంచి నియమించబడిన గోనుగుంట్ల విజయ్‌కుమార్‌ను గౌరవపూర్వకంగా పరిటాల సునీత, ధర్మవరంనియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు అనంతపురంలోని నివాసంలో కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల విజయ్‌కుమార్‌ని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు అభినందించారు.

సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో నలుగురు ఆత్మబంధువులకు అంతిమ సంస్కారాలు

అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో

అంతిమ సంస్కారాలకు తీసుకెళ్తున్న ట్రస్టు సభ్యులు

సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో నలు గురు ఆత్మబంధువులకు అంతిమ సంస్కా రాలు నిర్వహించినట్లు ఆ సంస్థ సభ్యులు తెలిపారు. వివరాల మేరకు లక్ష్మి, 40 సంవత్సరాల వ్యక్తి, అదే విధంగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తుల మృత దేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించి నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సాయి సంస్థ సభ్యులు నారాయణనాయక్, రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో కమ్మూరి నాగరాజు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

విదేశాలలో పలు ఉద్యోగాలు నిర్వహిస్తున్న కమ్మూరి నాగరాజు రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసనమండలిలో తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి ప్రజా సేవకు నా జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. గత నాలుగైదు నెలలుగా ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల నుంచి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు పట్టభద్రులు అన్ని వర్గాల ప్రజలు చూపుతున్న విశేషమైన ఆదరణ ఎనలేనిదని పేర్కొన్నారు. మార్చి 13న జరగనున్న పోలింగ్‌లోతనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపంచాలని విజ్ఞప్తి చేశారు.

వెంటనే వేతనాలు చెల్లించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సమగ్ర శిక్షలో 2400 మంది వివిధ కేటగిరిలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులకు జనవరి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి నఅంతపురం జిల్లా చైర్మన్ కె.విజయ్ శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో కెజిబివి సిబ్బందికి, సత్యసాయి జిల్లా సిబ్బంది మొత్తానికి బడ్జెట్ ఉన్నప్పటికీ నేటికీ వేతనాలు చెల్లించలేదన్నారు. రాష్ట్ర అధికారులు, ఉమ్మడి అనంతపురం జిల్లాకు జనవరి నెల బడ్జెట్ విడుదల చేసి దాదాపుగా రెండు వారాలుపైన అవుతోందన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం, అధికారులు చాలా చిన్న చూపు చూస్తున్నారన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో త్వరలో జిల్లా ప్రాజెక్టు కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ఉద్యోగులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఘనంగా మాసుమాబిబి ఉరుసు వేడుకలు

- ఘనంగా గంధం ఉరుసు - ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మైనార్టీలు

ఉత్సవాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మైనార్టీలు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పాతూరు సయ్యద్ మాసుమా బీబీ సయ్యద్ సారాన్‌బీబి గంధం, ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఉరుసు ఉత్సవాలకు ఆధోనికి చెందిన హజరత్ సయ్యద్ లతీఫ్ మహ్మద్ ఖాద్రి, బనగానపల్లికి చెందిన హజరత్ సయ్యద్ హుస్సేన్ బాషా ఖాద్రి స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలోని దైవ స్వరూపుల సమాదిపై చాదర్‌లు, గంధం, ఫన్నీరు వంటివి ఏర్పాటు చేశారు. పక్కీర్ల విన్యాసాలు పవిత్ర ఖురాన్ పఠనం గదూర్ షరీఫ్, నాతుషరీఫ్, ఆధ్యాత్మిక చింతన, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు సమైక్యంగా పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మేయర్ వసీం :

సయ్యద్ మాసుమా బీబి, సారన్‌బి బీబి ఉరుసు, గంధం ఉత్సవాలలో శనివారం రాత్రి నగర మేయర్ మహ్మద్ వసీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాగజ్‌ఘర్ రిజ్వాన్‌తో కలిసి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్లు కమర్‌తాజ్, గుల్జార్‌పేట ఖాజా, కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, బాబా ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వృద్ధాశ్రమంలో బియ్యం అందజేస్తున్న దృశ్యం

వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దలవాయి వెంకటరమణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం పుట్టపర్తి పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో 100 మందికి దుస్తులు పంపిణీ చేశారు. దలవాయి కుటుంబ సభ్యులకు, వడ్డెర సంఘం నాయకులకు నిరాశ్రయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, కోశాధికారి దళవాయి పెద్ద మారెప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపిటి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ధీన స్థితిలో ఉన్న అనేక మందిని ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. రాజకీయ పార్టీలు కూడా వడ్డెర సామాజిక వర్గం అత్యధికంగా ఉన్న పుట్టపర్తి కదిరి తదితర నియోజకవర్గాల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాజ్యాధికారం ద్వారానే అనగారిన వర్గాలు అభివృద్ధి మార్గంలో ముందుకెళ్తాయన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలు వడ్డెర్ల పట్ల సానుకూలంగా వ్యవహరించి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పెద్దమారెప్ప, గంగులప్ప శ్రీరాములు, సాయి, అనంతపురం యువజన అధ్యక్షులు దళవాయి వెంకటేష్, ఓడి చెరువు మస్తానమ్మ, పెద్ద సంఖ్యలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

ఎస్కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

స్థానిక ఎస్కేయూనివర్సిటీలో 2002-04 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2002-04 సంవత్సరంలో రెండు సంవత్సరములు వ్యాయామ విద్యలో ఎంపిఇడి విద్యను అభ్యసించిన వారందరూ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్‌లో సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యాయామ విద్యాధిపతి డా.ఎంవి.శ్రీనివాసన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొ.పి.చినప్పరెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్స్ ప్రిన్సిపాల్ డా.పి.జాన్సన్ హాజరైనారు. ప్రత్యేక అతిథులుగా యూనివర్సిటీ రెక్టార్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయడంలో వ్యాయామ విద్య విభాగానిది ఒక ప్రత్యేక స్థానంగా పేర్కొన్నారు.

వర్సిటీ నిబంధనలు పాటించని డిగ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

మాట్లాడుతున్న ఎఐఎస్ఎ నాయకులు

ఎస్కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ.. అనంతపురం వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవైట్ డిగ్రీ కళాశాలలో ఇప్పటికే అనేకమైనటు వంటి తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఇప్పటికీ కూడా కొన్ని కళాశాలలు నడుపు తున్నారు. కానీ శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ (ఎఐఎస్ఎ) పూర్తిగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నాయకులు మంజునాథ్, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్ - రూ.5895 స్వాధీనం

యల్లనూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూరు మరియు గిర్రమ్మబావి గ్రామ పొలాల మధ్యలోని కంపచెట్లలో జూదమాడుతున్న వారిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బంది హెచ్‌సి వెంకటరాముడు, కానిస్టేబుళ్లు చంద్ర, వీరా, అశోక్‌లతో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5895 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

- సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

వీధులో విద్యుత్ మరమత్తు పనులు చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,ఫిబ్రవరి25ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని ప్రజలు ఎవరు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. శనివారం రుద్రంపేట పంచాయితీలోని వికలాంగుల కొట్టాలలో విద్యుత్ స్థంబాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో అక్కడ నూతనంగా 8 విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి వాటికి విద్యుత్ తీగల మరమత్తు పనులు చేయించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్య ఎక్కడా రాకుండ చూడాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రుద్రంపేట పంచాయితీలోని వికలాంగుల కొట్టాలలో విద్యుత్ స్థంబాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో అక్కడ నూతనంగా 8 విద్యుత్ స్థంబాలను విద్యుత్‌శాఖ అధికారుల సహకారంతో ఏర్పాటు చేసి వాటికి విద్యుత్ తీగల మరమత్తు పనులు చేయించి కాలనీ ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు,విద్యుత్‌శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక సంరక్షణ పై అవగాహన కల్పించండి

- పీసీ పీయన్‌డీటీ పై డివిజనల్ స్థాయిలో సమీక్షా సమావేశం

అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త

బాలిక సంరక్షణ పై గ్రామాలల్లో, పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కల్పించాలని పీసీ పీయన్‌డీటీ యాక్ట్ సభ్యులు డివిజనల్ స్థాయిలో సమీక్షా సమావేశం పేర్కొన్నారు. శనివారం రెవెన్యూ డివిజినల్ కార్యాలయం నందు డివిజనల్ స్థాయిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రెవెన్యూ డివిజినల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విశ్వనాథ్, డాక్టర్ మనోజ్, పబ్లిక్‌ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి, ఆర్డీటి హెల్త్ డైరెక్టర్ సిర్రెప్ప,రెడ్స్ లీగల్ అడ్వైజర్ శిరీష, హెడ్స్ విజయకుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ విజయకుమార్, పీడియాట్రీషన్ డాక్టర్ సుహాసిని, రెడియోలజి డాక్టర్ సురేష్, టూ టౌన్ సీఐ శివరాం, ఐసీడీయస్ లీగల్ అడ్వైజర్ సంధ్యారాణి, డిప్యూటి డెమె త్యాగరాజు, వేణు, ఆశరాణి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఒకరు,ఇద్దరు ఆడపిల్లలు కలిగి వున్న కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు మండల స్థాయి, గ్రామస్థాయి పీసీ పీయన్‌డీటీ యాక్ట్ కమిటి సభ్యులు, ఆరోగ్య సిబ్బం

04ATP13_04ATP13.qxd 25-02-2023 PM 10:58 Page 1

జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష

- గృహసారథులే భవిష్యత్తు పార్టీకి వారధులు - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

హాజరైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు.

పామిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించి మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రెహమత్ ఫంక్షన్‌హాల్ నందు శనివారం ఆపార్టీ సచివాలయాల కన్వీనర్లు, గృహసారథుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులే వైసీపీ భవిష్యత్తు వారధులు అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రజలకు వివరిస్తూ కుమార్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఆర్.సి.వెంకట్రామిరెడ్డి, బిబిఎస్ రుక్మాన్, జోజోడే కుమార్, న్యాయవాది దత్తు, అణిమిరెడ్డి, నీలూరు రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, నక్కా ఓబుళేసు, అనుంపల్లి సూరి, తవిశెల కృష్ణారెడ్డి, కొడవండ్ల రామాంజనేయులు, మునగల రంగనాయకులు, గౌరప్ప, చుక్కలూరు రామచంద్రారెడ్డి, రామచంద్ర, ఆనంద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విరివిగా ప్రచారం చేపట్టాలి- ఎమ్మెల్యే

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కదిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల అభ్యర్థుల గెలుపుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు విరివిగా ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కదిరి ఎమ్మెల్యే డా.పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో శనివారం కదిరి రూరల్ మండల పరిధిలోని ఎగువపల్లి, కదిరి బ్రాహ్మణపల్లి, ముత్యాల చెరువు, కొండమనాయన పాళ్యం సచివాలయాల పరిధిలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి, బిసిఎస్ఆర్ఐ విద్యా సంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథరెడ్డిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన వైఎస్ఆర్ సిపి నుంచి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామచంద్రారెడ్డిలను గెలుపే ధ్యేయంగా పని చేయాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని కావున విరివిగా ప్రచారాన్ని చేపట్టాలన్నారు. ఓటర్లను గుర్తించే విషయంలో ప్రతిపక్ష పార్టీల కంటే రెండు అడుగుల ముందే ఉండాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత జగన్‌ప్రభుత్వానికి వ్యత్యాసాలను వివరించాలన్నారు. ఓటర్ల మొదటి ప్రాధాన్యత ఓటు మీద అవగాహన కల్పించాలన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్సీ గెలుపుకు కృషి చేయాలన్నారు.

గవిమఠం బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ 'గజలక్ష్మి'

-టుంకూరు శాఖా మఠం నుండి ఉరవకొండకు చేరిన ఏనుగు

-వీధుల్లో తిరుగుతున్న ఏనుగుకు తినుబండాలందిస్తున్న ప్రజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ గవిమఠ సంస్థానానికి చెందిన ఏనుగు (గజలక్ష్మి) పట్టణంలో విహరిస్తూ అందరినీ ఆకట్టుకొంటోంది. ఏడాదికొకసారి జరిగే గవిమఠంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివార్ల బ్రహ్మోత్సవాలకు కర్నాటక రాష్ట్రం టుంకూరు శాఖా మఠం నుండి గజలక్ష్మిని ఇక్కడికి తీసుకురావడం ఆనవాయితీగా వస్తోంది. శుక్రవారం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో శనివారం ఏనుగు మఠానికి చేరుకొని పట్టణ వీధుల గుండా విహరించగా పిల్లలు, పెద్దలు దాన్ని చూసి ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. ఏనుగుకు ఆహార పదార్థాలు అందించి తొండంతో ఆశీర్వాదం పొంది సంబ్రమాశ్చర్యానికి లోనవుతున్నారు. టీవీలు, సినిమాలు, సర్కసులు, జూలలో కనిపించే ఏనుగు కళ్లముందర తిరుగుతుంటే ప్రజలు దాన్ని చూడటానికి ఎగబడ్డారు. గవిమఠం సంస్థానానికి వాహనసౌకర్యంగా మైసూరు రాజ కుటుంబం నుండి వంశపారంపర్యంగా ఏనుగు అందుతుండగా అది ఆడ ఏనుగు కావడంతో దాన్ని గజలక్ష్మి అని ముద్దుగా పిలుచుకుంటారు. బ్రహ్మోత్సవాల అనంతరం మఠాధీశులు జగద్గురు శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి టుంకూరులోనే ఉంటుండటంతో ఏనుగును అక్కడే ఉంచడం ఆనవాయితీగా వస్తోంది.

పట్టణ వీధుల్లో విహరిస్తున్న గవిమఠం (ఏనుగు) గజలక్ష్మి

ఓట్లు అర్థించిన వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్పలతా రెడ్డి

ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల, చిలమత్తూరు, లేపాక్షి మండలాలను వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులురాలు, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి సందర్శించి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులైన ఎం.వి.రామచంద్రారెడ్డి, వి.రవీంద్రారెడ్డిలకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా శనివారం అభ్యర్థించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంశిస్తూనే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమ్యలకు అనతికాలంలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. రామచంద్రారెడ్డిని గెలిపిస్తేఇద్దరం శాసన మండలిలో ఉపాధ్యాయుల సమస్యలను గట్టిగా వినిపించి ఉమ్మడి సర్వీస్ రూల్స్, చైల్డ్ కేర్ సెలవులు, సర్వీస్లో ఉపయోగించుకునేందుకు అవకాశంకలిసివచ్చేటట్లు చేస్తామని, కెజిబివి ఉపాధ్యాయులుకు 23% జీతం పెంచడమే కాకుండా మినిమమ్ టైమ్ స్కేల్ వచ్చే విధంగా చూస్తామని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎఫ్ ప్రధానకార్యదర్శి పి.వి.రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, ధర్మారెడ్డి, ఇంద్రప్రసాద్, గంగాధర్ రెడ్డి, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, అంజినాయక్, ప్రభాకర్ రెడ్డి, పిఆర్‌టియు నాయకులు శ్రీధర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, రంగదామ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి స్పెల్-2 ఇంటర్ ప్రాక్టికల్స్

కొత్తచెరువు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి, అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 85 పరీక్షా కేంద్రాల్లో స్పెల్-2 ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సి.సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో అనంతపురం జిల్లాలో 42, శ్రీ సత్యసాయి జిల్లాలో 33 కేంద్రాల్లో ఈ పరీక్షలను రెండు సెక్షన్‌లలో నిర్వహిస్తామన్నారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మొదటి సెక్షన్, మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు రెండవ సెక్షన్ నిర్వహించబడునన్నారు. అలాగే ఇంటర్ ఒకేషనల్ పరీక్షలు అనంతపురంలో 5 సెంటర్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతంఉదన్నారు. కావున విద్యార్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రానికి రావాలని, మెబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించడం జరగదన్నారు.

చీపుర్లతో చెత్త ఊడ్చి ఓటర్‌లకు జాగృతి కల్పించిన ఆప్ కార్యకర్తలు

చీపుర్లతో రోడ్డు శుభ్రం చేసి నిరసన ప్రదర్శన జరుపుతున్న ఆప్ కార్యకర్తలు

బళ్లారి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ; జిల్లా ఆమ్ ఆద్మి పార్టీకి చెందిన కార్యకర్తలు శనివారం నాడు రాష్ట్రంలోని సమస్యలకు ఒక్క చీపురే పరిష్కారం అనే నినాదంతో చీపుర్లు చేతబట్టి అవినీతి ప్రభుత్వాన్ని ఓడించాలని, కర్ణాటకను కాపాడాలని, రోడ్లపై చెత్త ఊడ్చి ప్రజలకు జాగృతి కల్పించారు. పార్టీ నాయకుడు కె.ఎర్రిస్వామి నేతృత్వంలో నగరంలోని రాయలసర్కిల్ నుంచి మోతీ సర్కిల్ వరకు ఆప్ కార్యకర్తలు చెత్త ఊడ్చి పోలింగ్ జాగృతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటుహక్కు ప్రజాప్రభుత్వంలో ముఖ్య ప్రాధాన్యతను పొందిందని, ఓటర్‌లు దీనిని ఎటువంటి ఆశలు, ఆకాంక్షలకు లోనుకాకుండా క్రమశిక్షణ గల పార్టీ, నిష్టగల వ్యక్తుల్ని రానున్న శాసనసభ ఎన్నికల్లో ఓటు ద్వారా ఎన్నుకోవాలని, అవినీతిరహిత కర్ణాటక రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, సమగ్ర బళ్లారి నగరాభివృద్ధి, ధూళి రహిత సుందర నగరంగా బళ్లారిని తీర్చిదిద్దేందుకు ఆమ్ ఆద్మి పార్టీకి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఢిల్లీలో అత్యంత ఉత్తమ పాలన అందిస్తున్న ఆమ్ ఆద్మి పార్టీ జాతీయస్థాయి పార్టీ అయిన బీజేపీ పార్టీకి విరుద్ధంగా పోరాడి స్థానిక ఎన్నికల్లో విజయధంకా మోగించిందని, తొలిసారిగా ఆప్ పార్టీ నుంచి ఢిల్లీ మేయర్‌గా ఎన్నికయ్యారన్నారు. కర్ణాటకలోనూ మార్పు జరగాలని ఆకాంక్షించే ఓటర్ ప్రభువులందరూ ఆప్‌కు ఓటువేసి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో నాయకులు ఫయాజ్‌బాషా, హసేన్, సుహైల్‌బాషా, మహీబ్, నాసీర్, మహ్మద్‌ఆలీ, ఇలియాస్, ముషరఫ్, అమిత్‌మహ్మద్, రఫీక్, పద్మావతి, రేణుక తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

అకుంఠిత దీక్షతో ఉన్నత స్థాయికి చేరండి

- జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన ఓటిఆర్ఐ డైరెక్టర్ ,ప్రొఫెసర్స్ డే వేడుకలను ప్రారంభిస్తున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

విద్యార్థులు అకుంఠిత కృషి, దీక్ష, కార్యదక్షతలు అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియుఎ అనుబంధ తైల సాంకేతికత, ఔషధ పరిశోధన సంస్థ ఓటిఆర్ఐ కళాశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఓటిఆర్ఐ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి విసి రంగ జనార్ధన్‌ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమెంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో ఓటిఆర్ఐ ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమంలో నేషనల్ బాస్కెట్‌బాల్‌ప్లేయర్ శ్రీకాంత్‌రెడ్డి, సినీ నటులు మీన రమణ, గాయత్రి రమణ, ఓటిఆర్ఐ ప్రిన్సిపాల్ గోపినాథ్‌తోపాటు పలువురు డైరెక్టర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యసాయి స్ఫూర్తి సాయిగీత స్కూల్‌కి కీర్తి...

ఘనంగా 23వ వార్షికోత్సవ సంబరాలు

విద్యార్థులు కరస్పాండెంట్ సాయిగీతను అభినందిస్తున్న దృశ్యం ,

పుట్టపర్తి సాయిగీత స్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల దృశ్యం

పుట్టపర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయిబాబా సన్నిధి పుట్టపర్తిలో సాయిగీతస్కూల్ వార్షికోత్సవసంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారంనాడు సాయిగీతస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో విద్యార్థులు పాఠశాలదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్‌కరస్పాండెంట్ సాయిగీత ఆధ్వర్యంలో పాఠశాలలో జిరిగిన ఈకార్యక్రమం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. భగవాన్ సత్యసాయి బాబా స్ఫూర్తితో అనేక మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ సమున్నత శిఖరాలకు వారిని చేర్చడం, దేశ విదేశాల్లో అనేక మంది స్థిరపడడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఏమిచ్చి రుణం తీర్చుకోగలం మేడం...: పలువురు విద్యార్థిన ఈవిద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన సాయిగీత మేడంకు ఏమిచ్చి నీ రుణం తీర్చుకోగలం అంటూ ఆమెకు పాదాభివందనం చేశారు. సుమారు 700 మందికిపైగా విద్యార్థులు సాయిగీత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. వారిలో అనేక మంది ఉచిత విద్యను పొందుతున్నారు. పలువురికి ఉచిత విద్యను, కొందరికి నామమాత్రం ఫీజులతో విద్యనందిస్తున్న సాయిగీత ధాతృత్వం పట్ల ఎనలేని ఆప్యాయతను వ్యక్తం చేశారు. పాఠశాల 23వ వార్షికోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక, సంగీత, నృత్య ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. పూలమాలలు, దుశ్శాలువలతో సాయిగీతను సన్మానించారు. విద్యార్తినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని అనందపరవశులయ్యారు.

అభివృద్ధి పనులకు అడ్డు తగులుతున్న ఆంధ్రాళ్ సీతారామ్‌పై చర్యలు తీసుకోండి

- 8వ వార్డు కార్పొరేటర్ రామాంజనేయులు ఆరోపణ

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రామాంజనేయులు

బళ్లారి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త ; నగరంలోని 8వ వార్డు ఆంధ్రాళ్ ప్రాంతంలో శ్మశాన భూమికి కాంపౌండ్ గోడ నిర్మించే విషయంలో ఆ ప్రాంతానికి చెందిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నాయకుడు సీతారామ్ అనవసరంగా అడ్డుపడుతున్నారని, అన అనుచరులను పంపి దాడులు చేశారని, అట్రాసిటీ కేసులు తమపై పెడుతున్నారని, అతడి దౌర్జన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని 8వ వార్డు కార్పొరేటర్ రామాంజనేయులు తెలిపారు. శనివారంనాడు స్థానిక పత్రికాభవన్‌లో మహానగరపాలికె కార్పొరేటర్‌లు ముళ్లంగి నందీష్, ఎం.ప్రభంజన్‌కుమార్, పి.గాదెప్ప, మాజీ మేయర్ గుర్రం వెంకటరమణలతో పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన, వార్డుమెంబర్ 8 డి.సి.కాలనీ సమీపంలో సర్వేనంబర్ 101లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా యంత్రాంగం శ్మశానానికి 1999లో మంజూరు చేసింది. 2018లో మహానగరపాలికెకు సదరు స్థలం సబ్‌డివిజన్ అయ్యింది, ఈ స్థలాన్ని ఆక్రమణ చేసి సైట్లు సిద్ధం చేసి అమ్ముకునేందుకు మాజీ కార్పొరేటర్ ఆంధ్రాళ్ సీతారామ్, తన అనుచరులతో ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ శ్మశానానికి రూ.15 లక్షల వ్యయంతో మహానగరపాలికె కాంపౌండ్ గోడ నిర్మించతలపెట్టింది. కాంట్రాక్టర్‌లు పనులు చేసేందుకు వెళ్లగా, సీతారామ్, అతడి మద్దతుదారులు పదేపదే అడ్డుపడి కాంపౌండ్ గోడ నిర్మించకూడదని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్ అయిన తనకు కాంపౌండ్ గోడ నిర్మాణం కొనసాగించేలా చూడాలని చెప్పగా, అందుకు తనపై తన అనుచరులను ఉసిగొలిపి దాడి, అట్రాసిటీ కేసు పెట్టించారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల అండతో సీతారామ్ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని తెలిపిన రామాంజనేయులు బీజేపీకి చెందిన వారు పోలీస్‌స్టేషన్‌లో కేసు తీసుకున్నారని, తాము ఫిర్యాదు చేసేందుకు వెళ్తే అదే పోలీస్‌స్టేషన్‌లో కేసులు తీసుకోవడంలేదని, ఇది బీజేపీ ప్రభుత్వం వారి నుంచి జరుగుతున్న దౌర్జన్యమని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన జరుపుతున్న బీజేపీ ఎమ్మెల్యేలు సీతారామ్ తనకు అనవసరంగా వేధింపులకు గురి చేస్తున్నారని, దీనిని నియంత్రించాలని తెలిపారు. పత్రికాగోష్ఠిలో పాల్గొన్న మేస్త్రీ వెంకటేశప్ప, మారెన్నలు మాట్లాడుతూ ప్రభుత్వ శ్మశానభూమిలో మృతదేహాలను ఖననం చేసేందుకు వెళ్తే సీతారామ్, అతడి మద్దతుదారులు అడ్డుకుంటున్నారని, శ్మశానం స్థలానికి వస్తే హత్య చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.

నాటకాలచే సామాజిక చైతన్యం

- కర్ణాటకలో సినిమాలకంటే నాటకాలకే ప్రజల మక్కువ..... ; సాణేహళ్లి స్వామిజీ

బళ్లారి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త ; నాటకాల కంపెనీ కళాకారుల రాష్ట్రస్థాయి ప్రథమ సమ్మేళనం నగరంలోని రాఘవ కళామందిరంలో ఆదివారంనాడు జరిగింది. సమ్మేళనాన్ని సాణేహళ్లి పండితారాధ్య శివాచార్య స్వామిజీ ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన కర్ణాటకలో కన్నడ నాటకాల ప్రదర్శన పట్ల ప్రజలు మక్కువ చూపుతున్నారని, సినిమాలకు మించి కన్నడ నాటకాలు ఉంటున్నాయని, నాటకాల్లో పాత్రలు వేసి చూరగొంటున్న కళాకారులు నాటకాలనే తమ జీవన వృత్తిగా చేసుకున్నారన్నారు. కర్ణాటకలో వివిధ నాటకాల కంపెనీల కళాకారులందరినీ ఒకచోట చేర్చి వారి సాదక బాధకాలు చర్చించేందుకు బళ్లారి వేదిక కావడం శుభదాయకమన్నారు. ప్రభుత్వం నాటక కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రస్తుతం 60 సంవత్సరాలు పైబడిన కళాకారులకు మాత్రమే పింఛన్ ఇస్తున్నారని, మిగిలిన కళాకారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల అనంతరం నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాటక అకాడమీకి కొత్త అధ్యక్షుడి నియామకం జరిగిన అనంతరం నాటక కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థితిగతులపై సుధీర్ఘంగా చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి ప్రభుత్వం నుంచి సౌలభ్యాలు, సౌకర్యాలు సమకూర్చేలా ప్రయత్నం చేద్దామని చెప్పారు. సీనియర్ రంగస్థల కళాకారుడు బళ్లారికి చెందిన నాడోజా బెళగల్ వీరన్న మాట్లాడుతూ రంగస్థల కళాకారుల సాధన అత్యంత మహత్తరమైనదన్నారు. ఈ సందర్భంలో బుడా అధ్యక్షుడు ఎన్.మారుతిప్రసాద్, చేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కర్ణాటక రాష్ట్ర వృత్తి రంగస్థల నాటక కంపెనీల యజమానుల సంఘం అధ్యక్షుడు ఎల్.బి.షేక్‌మాస్టర్, కోశాధికారి హరీష్‌లు ప్రసంగించారు.

నాటక కళాకారుల రాష్ట్రస్థాయి ప్రథమ సమ్మేళనం ప్రారంభిస్తున్న సాణేహళ్లి స్వామిజీ

జర్నలిజానికి వన్నెతెచ్చిన జర్నలిస్ట్ తిమ్మారెడ్డి

మొదటిపేజి తరువాయి.. సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, యాడికి చంద్రశేఖర్, విజయ్‌దాస్ తదితరలు సీనియర్‌జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం జాతీయ మీడియా సలహాదారులు అమర్‌కు వినతిపత్రం ఇవ్వగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చే పథకం కూడా ప్రభుత్వ ఆలోచనలో ఉందని, జర్నలిస్టుల సమస్యలపై కమిటీ నివేదిక ఇచ్చిందని, ఆ నివేదికపై సీఎం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వివరణ ఇచ్చారు.

సన్మానంపొందిన సీనియర్ జర్నలిస్టులు వీరే : రామాంజినేయులు (ఉరవకొండ), అరగోపాల్ (గుంతకల్లు), చంద్రశేఖర్ (యాడికి), విజయదాసు(యాడికి), రామాంజినేయులు (గోరంట్ల), సురేంద్ర(గోరంట్ల), రామప్రసాద్ (లేపాక్షి), రవూఫ్(పెనుకొండ), మల్లికార్జున (హిందూపురం), శివప్రసాద్(పెనుకొండ),నరసింహులు (కదిరి), లక్ష్మినారాయణ (కదిరి), పథకమూరి నాగరాజు (అనంతపురం), పెండేకంటి ఆంజినేయులు, భుజంగరావు (అనంతపురం), లింగప్రసాద్ (కళ్యాణదుర్గం), శివకుమార్ (అనంతపురం), బాలనరసింహారెడ్డి (హైదరాబాద్), పి.సాయినాథ్ (బెంగుళూరు), మార్కాండేయులు, గుత్తా ప్రభాకర్‌నాయుడు, నాగభూషణం, విశ్వనాథ్, ఆజాద్, దేవినేని ప్రసాద్, భోగేశ్వర్‌రెడ్డి, తలారి రామాంజినేయులు, పెండేకంటి పార్థసారథి, మహేష్, పట్నం మారుతి ప్రసాద్ (అనంతపురం)లను సీనియర్ జర్నలిస్టులుగా గుర్తించి నిర్వహకులు సన్మానించారు. అదే విధంగా ఫోటోగ్రాఫర్ మురళీ (ఉరవకొండ), మర్రెప్ప (సోమందేపల్లి), రంగయ్య (సోమందేపల్లి), ఇ.నారాయణ (ఉరవకొండ), రామకృష్ణరెడ్డి (చిలమత్తూరు)లను కామ్రేడ్ (తిమ్మారెడ్డి) వర్ధంతి సందర్భంగా దేవులపల్లి అమర్‌రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు పట్టు శాలువాతో సత్కరించి మెమెంటోలు బహుకరించారు.